62)కేదారగౌళ

ప|| ఓరుచుకోవే యెట్టయినా వువిద నీవు| నేరుపరి నీ విభుడు నేడే వచ్చీ నీడకు||

చ|| కలువల వేసితేనే కాముడు చుట్టము గాడా| వెలయు విరహులకు వెగటు గాక|
చలివెన్నెల గాసితే చందురుడు పగవాడా| పొలయలు కలవారే పొగడరుగాక||

చ|| కొసరుచు బాడితేనే కోయిల గుండె బెదరా| అసదు విరహులు కాదందురు గాక|
ముసరితే దుమ్మిద మూకలు దయలేనివా| విసిగిన కాముకులే వినలేరు గాక||

**********************************************************************************************



**********************************************************************************************

చ|| వనము సింగారించితే వసంతుడు క్రూరుడా| వొనరని విరహుల కొంటదుగాక|
యెనసి శ్రీవేంకటేశుడేలె నిన్ను చిలుకలు| కినిసేనా పాంథులకు కేరడముగాక||